వినియోగదారులకు హక్కులపై అవగాహన కల్పించాలి

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: వినియోగదారుల హక్కులపై అవగాహన కల్పించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ పేర్కొన్నారు. అనంతపురం కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జరిగిన జాతీయ వినియోగ దారుల వారోత్సవాలను పురస్కరించుకొని ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ కేతన్ గార్గ్, సంయుక్త కలెక్టరు మాట్లాడుతూ వినియోగదారుల హక్కులపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని, వివిధ బ్రాండ్ల వస్తువు లను సులభంగా సరిపోల్చుకొని ఆన్లైన్ పేమెంట్ చేయడంలో వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. అక్రమార్జన కోసం కొందరు వ్యాపారులు కల్తీలు, నకిలీలతో వినియోగదారులను మోసం చేస్తున్నారని, వినియోగదారులు కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకూ బిల్లు తీసుకొని వినియోగదారు వివాదాల పరిష్కార కమిషన్‌ను ఆశ్రయిస్తే న్యాయం జరుగుతుందన్నారు. జిల్లాలో జాతీయ వినియోగదారుల వారోత్సవాలను పురస్క రించుకొని ఈ నెల 18 నుంచి 24వ తేదీ వరకు కాలేజీలు, పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ పోటీలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా వినియోగ దారుల చట్టం గురించి నిర్వహించిన పరీక్షల యందు ఉత్తీర్ణులైన బాల బాలికలకు సంయుక్త కలెక్టరు, అనంతపురం వారి చేతుల మీదుగా సర్టిఫికేట్లు, నగదు బహుమతులను అందజేశారు. సమావేశంలో రెవిన్యూ డివిజినల్ అధికారి, అనంతపురము, రిజినల్ మేనేజరు, ఆర్టీసి, అసిస్టెంట్ కంట్రోలర్, లీగల్ మెట్రాలజి, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్, సహాయ జిల్లా విద్యాధికారి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి , సేల్స్ ఆఫీసర్, ఐటీసీల్ అధికారులు, డిసిఐసి

ప్రెసిడేంట్, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు, జిల్లా కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ మెంబర్స్, జిల్లా కన్స్యూ మర్ వాలంటరీ ఆర్గనైజేషన్స్ వారు మరియు పౌరసఫరాల శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

గెలుపు టీడీపీదే..

విశాలాంధ్ర-పామిడి: 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపు ఖాయమని టీడీపీ అనంతపూర్ పార్లమెంట్ డాక్టర్స్ సెల్ అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందు అన్నారు. పామిడి మండలం కోనేపల్లి, కోనేపల్లి తొండ గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్య త్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. గ్రామంలో పతి ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ముసలి రెడ్డి, దేవరపల్లి మాజీ సర్పంచ్ ప్రతాప్, తిరుపాలు, రామంజి, శీన, నల్లప్ప, మునీంద్ర, ప్రతాప్, చాగంటి గోవిందరాజులు, రామయ్య, నారాయణ, కదిరప్ప,మనోహర్,ఉమా నాయక్ పాల్గొన్నారు.

ప్రమాద బాధితులకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి..

టీడీపీ సీనియర్ నేత పీజేఆర్ డిమాండ్..

విశాలాంధ్ర-పామిడి: జాతీయ రైతుల దినోత్సవం రోజునే రైతులు ప్రమాదవశాత్తు మరణించడం చాలా బాధాకరంగా ఉందని, వెంటనే వారి కుటుంబ సభ్యులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని గుంతకల్ నియోజకవర్గం టీడీపీ సీనియర్ నాయకుడు పెరుమాళ్ళ జీవా నందరెడ్డి పేర్కొన్నారు. పెరుమాళ్ళ జీవానందరెడ్డి మాట్లాడుతూ గుత్తి మండలం మాముదూరు గ్రామానికి చెందిన రైతులు పండించిన వంటను కల్లూరు రైస్ మిల్ నుండి బియ్యం ఆడించుకుని ట్రాక్టర్లో బియ్యం బస్తాలు వేసుకొని తిరిగి వారి స్వగ్రామానికి వెళ్తూ ఉండగా మార్గ మధ్యలో కల్లూరు

ఎన్ హెచ్ 44 హైవేలో బెంగళూరు నుంచి హైదరాబాదుకు వెళ్తున్న ఓల్వో బస్సు ట్రాక్టర్‌ను ఢీకొట్టడంతో టాక్టర్‌లో ఉన్న రైతన్నలు చిన్న తిప్పయ్య, శ్రీరాములు, నాగార్జున, శ్రీనివాసులు అక్కడికక్కడే మృతి చెందడం బాధాకరమన్నారు. మరణించిన రైతు కుటుంబ సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం 10 లక్షలు, ఒక ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కేంద్ర ప్రభుత్వం రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు.

అధిక ధరలకు విక్రయిస్తున్న ఇల్లూరు భారత్ గ్యాస్ నిర్వాహకులు..

పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర-శింగనమల: మండల వ్యాప్తంగా భారత్ గ్యాస్ కనెక్షన్లు అధిక సంఖ్యలో ఉన్నాయి. గ్యాస్ కావాలంటే వేయికళ్లతో ఎదురు చూడాల్సిందే. భారత్ గ్యాస్ సరఫరా గార్లదిన్నె నుండి సప్లై చేయాలి, గ్యాస్ ఎప్పుడు వస్తుందో ఎప్పుడుపోతుందో ఎవరికి తెలియదు. ఏజెన్సీ సమయపాలన కూడా పాటించకుండా వినియోగదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నదని, గార్లదిన్నె నుండి శింగనమలకు 14 కి.మీ. మాత్రమే ఉన్నది. అయితే గ్యాస్ సప్లై నిర్వహకులకు వినియోగదారుల కడుపుకొట్టి అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. 20 కిలోమీటర్ల లోపల గ్యాస్ సరఫరా చార్జీలు వసూలు చేయకూడదని, నిబంధనలు న్నా నిబంధనలను తుంగలో తొక్కి గార్లదిన్నె మండల కేంద్రంలో ఉన్న ఇల్లూరు భారత్ గ్యాస్ గోడౌన్ నుండి సరఫరా అవుతుంది. గ్యాస్ బండి గార్లదిన్నె నుండి మొదలుపెడితే ఒక్కో సిలిండర్ పైన 50 రూపాయల నుండి రెండు వంద రూపాయల వరకు అదనపు చార్జీలు వసూలు చేస్తున్నారు. అధికారులు గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులపై ఏమాత్రం చర్యలు తీసుకోకపోవడం శోచనీయమని, అధికారులు మామూళ్ల మత్తులో మునిగిపోతున్నారని ప్రజలు వాపోతున్నారు. సివిల్ సప్లై అధికారులు మిన్న కుంగిపోవడంపై పలు అనుమానాలకు తావిస్తోంది. ఉన్నతాధికారులు స్పందించి అధిక వసూళ్లను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

రైతుల వలసల సమస్యలపై ఉద్యమించండి

విశాలాంధ్ర-రాయదుర్గం: రైతుల వలసల సమస్యల పరిష్కారం కోసం పార్టీలకతీతంగా ముందుకు రావాలని సామాజిక కార్యకర్త న్యాయవాది గౌని ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక రాయదుర్గం పట్టణంలో అతిథి గృహంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. గౌనీ ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ శనివారం 23వ జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా ప్రజా ప్రతినిధులు గానీ, అధికారులు గానీ, మేధావులు గానీ, ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల్లో ఇతర సామాజిక కార్యకర్తలు, దీని గురించి కనీసం చర్చ కూడా చేయని దయనీయ పరిస్థితి చాలా దారుణం అని సామాజిక కార్యకర్త, న్యాయవాది గౌని ప్రతాప్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రాయదుర్గం నియోజకవర్గంలో 2,81,673 ఎకరాల సాగు భూమి వుండగా ఇందులో అధికారిక లెక్కల ప్రకారం 31,888 ఎకరాలకు మాత్రమే హెచ్.ఎల్.సి. బి.టి. ప్రాజెక్ట్ మరియు చెరువులు కింద సాగు నీరు సుమారు రూ.50 వేల అత్యధిక శాతం దాదాపు 2 లక్షల ఎకరాలు వర్షాధారం పైనే రైతులు ఆధార పడాల్సిన పరిస్థితి ఉందన్నారు. 75 శాతం సాగు భూమి వర్షాధారం పైనే ఆధారపడి ఉండటంతో రైతులు పంటలు పండించు కోలేక తీవ్ర అప్పుల పాల వుతున్నా దుస్థితి ఏర్పడిందన్నారు. చిన్న, సన్న కారు రైతులు వ్యవ సాయం మానేసి కూలి పనులకు పట్టణాల్లో ఇతర పనులకు, చివరకు సెక్యూరిటీ గార్డులుగా వెళుతున్నారు. రాయదుర్గం నియోజక వర్గంలోని బి.టి. ప్రాజెక్ట్‌కు, రాయదుర్గం, గుమ్మఘట్ట మండలాల్లోని రైతులకు సాగునీటిని అందించేందుకు జీడిపల్లి రిజర్వాయరు నుండి సాగు నీటిని తెస్తామని గత పదేళ్లుగా పాలకులు చెబుతున్నప్పటికీ ఆచరణలో అమలు కాలేదన్నారు. ఉంతకల్లు రిజర్వాయర్ ఏర్పాటు చేయడం ద్వారా డి.హిరేహాళ్, రాయదుర్గం

మండలంలోని పలు గ్రామాలకు, బొమ్మనహాళ్ పలు గ్రామాలకు సాగునీటిని అందిం చడానికి అవకాశం వుంది. ఈ రెండు ప్రధాన సాగు నీటి పథకాల ద్వారా లక్ష ఎకరాలకు పైగానే సాగునీరు అందించొచ్చన్నారు.

ఏపీ రైతు సంఘం జిల్లా 13 మహాసభలకు తరలిరండి..

ఏపి రైతు సంఘం పిలుపు

విశాలాంధ్ర-పామిడి : జిల్లా కేంద్రంలోని బిజి ఆర్ కళ్యాణ మండపంలో ఈనెల 29న ఏపీ రైతు సంఘం తలపెట్టిన 13వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని రైతు సంఘం నాయకులు కోరారు. ఈ మహాసభలకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర నాయకత్వం సీపీఐ జిల్లాకమిటీ హాజరు కాబోతుందని, ఈ రైతాంగ సమస్యలపై చర్చించి పరిష్కారం కోసం ప్రణాళికలు రూపొందించుకుని, ఉద్యమ కార్యచరణ రూపొందిస్తామని చెప్పారు. ఆదివారం మండల కేంద్రంలో షాదీఖానాలో సీపీఐ మండలకార్యదర్శి నాగరాజు అధ్యక్షత వహించగా, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి.చిన్నప్పయాదవ్, గుంతకల్ సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్రస్వామి, రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి రామాంజినేయిలు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, మధు యాదవ్, నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ రహీమ్, సీపీఐ సీనీయర్ నాయకులు చౌడప్ప, రాందాసు, రాజులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డి.చిన్నప్ప యాదవ్, వీరభద్రస్వామి మాట్లాడుతూ జిల్లాలో కరువు సహాయక చర్యలు చేపటాలని, రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. జిల్లాలో ఖరీఫ్‌లో రైతులు నష్టపోయారు. రబీలో రైతులు కూడా నష్టపోయారని చెప్పారు. హెచ్.ఎల్.సి, హంద్రీనీవా కింద పం టలు కూడా ఎండిపోతున్నాయి. దీనికి పూర్తిగా పాలకపక్షం ప్రాజెక్టు అధికారుల వైఫల్యమే ముందస్తు ప్రణాళిక లేకుండా ప్రాజెక్టు నుంచి నీళ్లు వృధాగా సముద్రం పాలయ్యాయి. అందువల్ల ఈ సంవత్సరం రైతులందరూ పూర్తిగా నష్టపోయి అప్పుల పాలయ్యారని,. రైతులకు ఆత్మ హత్యలు శరణ్యమే అయిన ఈ తరుణంలో కరువు మండలాలుగా ప్రకటించి చేతులు దులువుకోవడం చాలా దుర్మార్గం అన్నారు. జిల్లా రైతాంగానికి స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంటల బీమా, పంట నష్టపరిహారం అందించడంతో పాటు హంద్రీనీవా కింద ఎండిపోతున్న పంటలకు తక్షణమే నీటిని విడుదల చేయాలి డిమాండ్ చేశారు.

విశాలాంధ్ర-యాడికి: ఈనెల 29న అనంతపురం జిల్లా కేంద్రంలోని బిజిఆర్ కళ్యాణ మండపంలో ఏపీ రైతు సంఘం 13వ జిల్లా మహాసభలకు రైతులందరూ తరలిరావాలని జిల్లా రైతు సంఘం ఉపాధ్య క్షులు వెంకటరాముదు

యాదవ్, సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ కోరారు. ఆదివారం మండలకేంద్రంలో సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ నివాసంలో ఏపీ రైతు సంఘం నియోజకవర్గసమితి అధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.

సామాన్యుడి శంఖారావంతో ప్రజలకు మరింత చేరువలి బాబు

విశాలాంధ్ర-రాయదుర్గం: సామాన్యుడి శంఖరావం నినాదంతో ప్రజలకు మరింత చేరువ అవుతామని ఆమ్ ఆద్మీ పార్టీ రాయదుర్గం నియోజకవర్గం కన్వీనర్ బి వెంకటరమణ బాబు పిలుపునిచ్చారు. ఆదివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆమ్ ఆద్మీ పార్టీ వ్యవస్థాపక జాతీయ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ స్ఫూర్తితో సామాన్యులు కూడా చట్టసభల్లోకి వెళ్ళడానికి మనకున్న ఏకైక ఆయుధం మన అవినీతి

రహిత సిద్ధాంతమని అన్నారు.

దానికోసం రాయదుర్గం నియోజకవర్గం నందు సామాన్యుడి శంఖారావం పేరుతో ప్రజల సమస్యలను తెలుసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకోవడం కోసం నియోజకవర్గంలో కార్యకర్తలు అందరూ సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రాబోయే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. రాయదుర్గం నియో జకవర్గంలో మార్పు కోరుకునే సామాన్యులు, విద్యావంతులు, యువకులు, మహిళలు, శ్రామికులు ప్రతిఒక్కరూ మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి ఎస్కే అబ్దుల్లా పట్టణ కన్వీనర్ గోవింద రాజులు అంజి అరుణకుమార్ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి రూ.20 వేల విరాళం

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండల కేంద్రమైన బొమ్మనహాల్ ఎస్సీ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న మూడుముక్కలమ్మ అమ్మవారి నూతన ఆలయానికి ఆదివారం మండల కురుబ సంఘ అధ్యక్షులు పరమేశ్వర రూ.20 వేల విరాళం అందజేశారు. నూతన ఆలయ నిర్మాణ కమిటీ వారి ఆహ్వానం మేరకు ఆలయ నిర్మాణ పనులను మండల కురువ సంఘ అధ్యక్షులు పరమేశ్వర పరిశీలించారు. ఆలయ నిర్మాణానికి నా వంతు ఎల్ల ప్పుడూ సహాయ సహకారాలు అందిస్తానని ఆలయ కమిటీ సభ్యులకు తెలి పారు. ఫిబ్రవరిలో ఆలయ ప్రారంభోత్సవం ఉంటుందని కమిటీ సభ్యులు తెలిపారు.

వైభవంగా హనుమంత్ వ్రతం..

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: నేమకల్లు గ్రామంలో వెలసిన ఆంజనేయ స్వామి ఆలయంలో అధి వారం శ్రీ హనుమంత్ వ్రతం వైభవంగా జరిగింది. ప్రధాన అర్చకులు అనిల్‌కుమార్ చార్యులు ఆధ్వర్యంలో వేకువ జామున పంచా

మృత అభిషేకం, నిర్మాల్య విసర్జన, విష్ణు పారాయణం, హనుమంత్ వ్రతం, పవమాన హెూమం జరిపించి అలంకరణ చేసి నైవేద్యం సమర్పించిన అనంతరం మహా మంగళహారతి ఇచ్చారు. సన్నిధిలో మడుగుతేరు నిర్వహించారు. హనుమంత్ వ్రతం సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి వందలాది మంది భక్తులు తరలివచ్చి స్వామివారి సన్నిధిలో జరిగిన హనుమంత్ వ్రతంలో పాల్గొన్నారు. ఆలయ సన్నిధిలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో దేవాదాయశాఖ సిబ్బంది ఓబన్న, సర్పంచ్ పరమేష్, మాజీ ధర్మకర్తలు వన్నూరుస్వామి, శాంతయ్య, బెల్లి హనుమంత రెడ్డి, గాలి బసప్ప, చంద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భక్త కనకదాస జయంతి

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: బొమ్మనహాళ్‌లో కురుబల ఆరాధ్య దైవం భక్త కనకదాసు జయంతి వేడుకలు ఆదివారం అత్యంత ఘనంగా జరిగాయి. కురుబ సోదరులు భక్త కనకదాసు చిత్రపటానికి జలాభిషేకం చేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతపురం జిల్లా కురుబ సంఘ అధ్యక్షులు రాజహంస శ్రీనివాసులు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.కె మల్లికార్జున, మండల కురువ సంఘ అధ్యక్షులు పరమేష్ హాజరై కనకదాసు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో కురుబలు అన్ని కులాల వారితో సోదర భావంతో మెలుగుతూ పిల్లలను మంచి చదువులు చదివించి ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని కురుబలు ఐక్యమత్యంతో ఉండాలన్నారు. సాయంత్రం భక్త కనకదాసు చిత్రపటాన్ని ట్రాక్టర్లో ఉంచి డ్రమ్స్ డీజేలతో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కురువ సంఘ ఉపాధ్యక్షులు భీమేష్, లోకేష్, ఎం ఆర్ సి మల్లన్న, కురుబ సోదరులు యువకులు పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు సమన్యాయం జరగాలంటే టీడీపీ-జనసేన ప్రభుత్వం రావాలి

విశాలాంధ్ర-తనకల్లు: అన్ని వర్గాలకు సమన్యాయం జరగాలంటే తెలుగుదేశం సాధ్యమని 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించుకుని చంద్రబాబు నాయుడు ను గెలిపించుకోవాల్సిన అవసరం మనందరిపై ఉందని కదిరి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. మండలంలోని గుంజువారిపల్లి టీడీపీ జెండాను ఆవిష్కరించిన అనంతరం

ఆయన మాట్లాడుతూ గాడితప్పిన ప్రభుత్వ పాలన సరిదిద్దుకోవాలంటే చంద్రబాబు అవసరం రాష్ట్రానికి ఉందన్నారు భావితరాల భవిష్యత్తు కోసం అహర్నిశలు పాటుపడే వ్యక్తి చంద్రబాబు అని గుర్తు చేశారు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో తండాలను పంచాయతీలుగా చేస్తే ఆ పంచాయతీలో నిధులను దారిమళ్లించిన ఘనత వైసీపీకి దక్కుతుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, తెలుగు యువత అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్, శంకర్ నాయుడు, సీనియర్ నాయకులు ఆనందరెడ్డి, రాజారెడ్డి, వెదురుశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

బోర్వెల్ సిస్టం ట్యాంకుకు భూమిపూజ

విశాలాంధ్ర-ఉరవకొండ: పట్టణంలోని శివరామిరెడ్డి కాలనీ లో రూ.1.20 లక్షలతో ఏర్పాటు చేయనున్న నూతన బోర్వెల్ సిస్టం ట్యాంకు నిర్మాణానికి ఆదివారం సర్పంచ్ లలిత, వార్డు సభ్యులు వసికేరి మల్లికార్జున, ఆధ్వర్యంలో భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. సర్పంచ్ మాట్లాడుతూ ఉరవకొండలో తాగునీటి ఎద్దడి తీర్చడానికి, ప్రజల అవరాల కోసం అనేక సిస్టం ట్యాంక్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పలువురు వైస్సార్సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, శివరామిరెడ్డి కాలనీవాసులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్త మృతదేహానికి నివాళులు

విశాలాంధ్ర-శింగనమల: మండల కేంద్రానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త వడ్డే సుంకన్న తండ్రి వడ్డే వెంకటన్న అనారోగ్యం కారణంగా మృతి చెందారు. ఆదివారం వడ్డే వెంకటన్న మృతదేహానికి నివాళులర్పించి అనంతరం కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాసరి గంగాధర్, మాజీ ఎంపీటీసీ కుళ్ళాయప్ప, శింగనమల నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షుడు బెస్త నారాయణస్వామి, వడ్డే పవన్, మైనారిటీ సెల్ పార్లమెంట్ కార్య నిర్వాహక కార్యదర్శి మహ్మద్ గౌస్, సోము పాల్గొన్నారు.

విద్యార్థుల్లో క్రీడా ప్రతిభ వెలికితీసేందుకే 'ఆడుదాం ఆంధ్రా'

విశాలాంధ్ర-ఉరవకొండ: దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున వినూత్న రీతిలో నిర్వహిస్తున్న 'ఆడుదాం ఆంధ్రా' క్రీడల ద్వారా విద్యార్థులకు ఆరోగ్యంతో పాటు శారీరక దృఢత్వం లభిస్తుందని వైస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం జోనల్ ఇంచార్జ్ వై. ప్రణయ్ రెడ్డి అన్నారు. 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమానికి వినూత్న రీతిలో ప్రచారం కల్పించేందుకు అనంతపురం నగరంలో క్రీడా సంబరాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. నగరంలోని సప్తగిరి సర్కిల్ నుండి క్లాక్ టవర్ వరకు వైయస్సార్సీపి యువజన, విద్యార్థి విభాగాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ కి యువజన విభాగం జోనల్ ఇంచార్జ్ ప్రణయ్ రెడ్డి, జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ఉమ్మడి మదన్మోహన్ రెడ్డి, విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

ప్రణయ్‌రెడ్డి మాట్లాడుతూ ఈనెల 26 నుంచి గ్రామ పంచాయతీ స్థాయిలో ఆడుదాం ఆంధ్ర క్రీడలు ప్రారంభమవుతాయని చెప్పారు. ఐదు క్రీడాంశాల్లో గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు పోటీలు జరుగుతాయని వివరించారు.

జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీగా సోనియా శీనా..

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ పట్టణానికి చెందిన సోనియా శీనా (కె.శ్రీనివాసులు) జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీగా నియమితులయ్యారు. డీసీసీ అధ్యక్షుడు బండ్ల ప్రతాప్ రెడ్డి నియామక పత్రాన్ని ఆదివారం



జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోనియా శీనాకి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను జిల్లా జనరల్ సెక్రెటరీగా నియామకం చేసిన పీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజుకు, డీసీసీ అధ్యక్షుడు బండ్ల ప్రతాప్ రెడ్డికు రాష్ట్ర, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతపురం జిల్లాతో పాటు ఉరవకొండ నియోజకవర్గంలో కూడా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి తనవంతు కృషి చేస్తానన్నారు. సోనియా శ్రీనివాసులు నియామకం పట్ల పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ..

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు కఠోర హత్యలు, హీనమైన నేరాలకు పాల్పడి ఏ కేటగిరీలో ఉన్న జిల్లాలోని రౌడీషీటర్లు, కిరాయి హంతకులకు ఆయా పోలీసు స్టేషన్లకు పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించారు. వీరి ప్రస్తుత జీవన విధానం మరియు స్థితిగతులపై ఆరా తీశారు. ఏ చెడు పని చేసినా పోలీసులకు తెలిసిపోతుందనే విషయం గుర్తుంచుకుని మసలుకోవాలని సూచించారు. తోక జాడించి అల్లర్లు, అలజడులకు పాల్పడినా, చెడునడతతో ఇతరుల్ని ఇబ్బంది పెట్టినా, నేరాలకు ఒడిగట్టినా ఎవర్నీ ఉపేక్షించమని హెచ్చరించారు.

డప్పు కళాకారులకు ఘన సన్మానం



విశాలాంధ్ర-శింగనమల: మాదిగ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా పరిషత్ ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద డప్పు కళాకారులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాముక్కోటి అంబిక సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దంపెట్ల శివ హాజరై ఘనంగా సన్మానించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు అత్యంత విలువైనసమా చారాన్ని అందించేందుకు శుభ, అశుభకార్యక్రమాల్లోను ఫంక్షన్లలో ను ముఖ్య పాత్ర పోషించే డప్పు కళాకారులను గౌరవించడం ఆనందంగా ఉందన్నారు. వారిని చిన్న చూపు చూడకుండా సమాజంలో మన తోటివ్యక్తుల్లా చూడాలన్నారు. భగత్ సింగ్ కాలనీలో మృతి చెందిన డప్పు కళాకారుడు శేఖర్ కుటుంబానికి 10,000 రూ. ఆర్థిక సహాయాన్ని అంబికా సేవా ట్రస్టు తరుపున అందజేస్తామని చైర్మన్ దంపెట్ల శివ తెలిపారు. జిల్లాలోని ప్రతి పంచాయితీకి ట్రస్టు తరుపున 10 డప్పులు అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమానికి విచ్చేసిన ప్రజానీకానికి ట్రస్టు తరుపున భోజన సౌకర్యం కల్పించారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 25, డిసెంబర్ 2023

కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

కేంద్ర కమ్యూనికేషన్ సహాయ మంత్రి దేవ్ సిన్హా చౌహాన్...

విశాలాంధ్ర–చిలమత్తూరు: ప్రజలందరూ కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంపొందించుకొని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కేంద్ర కమ్యూనికేషన్ సహాయం మంత్రి దేవ్ సెన్హా చౌహాన్ తెలిపారు. ఆదివారం శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం నియోజకవర్గం లోని లేపాక్షి చిలమత్తూర్ మండలాల్లో వేరువేరుగా వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాల్లో పాల్గొన్నారు. క్షేత్ర ప్రచార సమాచార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రధాని మోది హామీలపై వెలువడిన క్యాలెండర్లను మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ముఖ్యంగా అర్హులైన గ్రామీణ పేద ప్రజలకు కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు చేరాలన్న ఉద్దేశంతో నవంబర్ 15 నుంచి డిసెంబర్ 26 వరకు దేశవ్యాప్తంగా వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్ర మాన్ని చేపట్టినట్లు మంత్రి తెలిపారు. అంతేగాక ప్రపంచ దేశంలో భారతదేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందే విధం గా ప్రధాని నరేంద్ర మోది కృషి చేస్తున్నట్లు తెలిపారు. అలాగే పేదల సంక్షేమం కోసం 17 రకాల పథకాలు గ్రామీణ ప్రాంత ప్రజల కోసం అమలవుతున్నాయని వీటన్నింటిపై ప్రజలు అవగాహన పెంచుకొనే క్రమంలో కనీస వసతుల కల్పన కొరకు వికసిత్ సంకల్ప యాత్ర ఎంతగానో దోహద పడుతున్నదని తెలిపారు. ప్రధాని మోది కలల స్వప్నాన్ని సకారం చేయుటకు ప్రజలందరూ చైతన్యవంతులు కావాలని కోరారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల పరస్పర సహకారాలతో బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్, జిల్లా పంచాయతీ అధికారి విజయకుమార్, డీఆర్‌డీఏ పీడీ నర్సయ్య, గ్రామ వార్డు సచివాలయ కోఆర్డినేటర్ శివారెడ్డి, డిఎల్‌డిఓ శివకుమారి, లేపాక్షి సర్పంచ్ ఆదినారాయణ, బీజేపీ నాయకులు విష్ణువర్ధన రెడ్డి, వజ్ర భాస్కర్‌రెడ్డి, హరికృష్ణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుబ్బారావు, తహశీల్దార్ నాగరాజు, చిలమత్తూరు సర్పంచ్ సంధ్య, ఎంపీడీవో నరేష్ క్రిష్ణ స్పెషల్ ఆఫీసర్ రషీద్ పాల్గొన్నారు.

చిలమత్తూరులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన వికసిత్ భారత్ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా విచ్చేసిన కేంద్ర మంత్రి దేవసింగ్ చౌహాన్ ఆదివారం పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రజలకు అందజేస్తున్న అనేక సంక్షేమ పథకాలు గురించి వివరించారు. కార్యక్రమంలో భాగంగా చిలమతూర్ మండల కేంద్రంలో వున్న ఎస్ఎస్‌వైవీ వీ ఎన్ స్కూల్ విద్యార్థుల డాన్స్, దేశభక్తి గీతాలకు ప్రదర్శన అందరినీ ఆకర్షించే విధంగా ప్రదర్శన కనపరిచారు. కార్యక్రమం అనంతరం కేంద్రమంత్రి దేవ్‌సింగ్ చౌహాన్ స్కూల్ విద్యార్థులకు పలకరిస్తూ అభినందనలు తెలిపారు.

మతసామరస్యానికి ప్రతీక శ్రీ బాబయ్య దర్గా

- భక్తుల కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా కొలుస్తారు
- నేటి నుండి బాబయ్య స్వామి 751 గంధము వేడుకలు

విశాలాంధ్ర–పెనుకొండ: పెనుకొండ పట్టణంలో 570 సంవత్సరాల క్రితం నెలకొన్న శ్రీ బాబా ఫక్రుద్దీన్ దర్గా (శ్రీ బాబయ్య స్వామి) మత సామరస్యానికి చిహ్నంగా వెలుగొందుతున్నది. స్వామి గంధం పూజ ఈనెల 25వ తేదీ నుంచి సోమవారం నుంచి జరగనుండడంతో ఆంధ్ర తెలంగాణ కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల నుండి లక్షలాదిమంది భక్తులు ఉరుసులో పాల్గొననున్నారు 26వ తేదీ దీపారాధన 27వ తేదీన పకీర్ల ప్రదర్శన 28వ తేదీన ధూళి పరస 29న కాజా సయ్యద్ మస్తాన్ హుస్సేన్ గంధం పూజ 30న సయ్యద్ బీదర్ షా వలి గంధం పూజ 31న హార్మోన్ పకీర్ల విన్యాసాలు వంటి కార్యక్రమాలు జరగనున్నట్లు దర్గా పీఠాధిపతి తాజ్ బాబా తెలిపారు ఉరుసు సందర్భంగా 25వ తేదీన ప్రఖ్యాతిగాంచిన కళాకారులచే ఖవా లి సర్వ మత సమ్మేళన సమావేశం దర్గా ఆవరణలో జరగనుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు మాలగుండ్ల శంకర్ నారాయణ ప్రభుత్వం తరపున చాదర్ సమర్పిస్తారు.

స్వామి వారి చరిత్ర... శ్రీ బాబా ఫక్రుద్దీన్ స్వామి వారు ఇరాన్ దేశంలోని సిస్తాన్ పట్టణంలో జన్మించిచారు. పుట్టుకతో దైవ సంభూతులైన ఆయన మత గురువుల ఆదేశానుసారము సర్వము త్యజించి మత ప్రచారం చేసుకుంటూ దేశ విదేశాలు పర్యటించారు పర్యటనలో భాగంగా ఒకరోజు తమిళనాడులోని తిరుచునాపల్లి పట్టణం చేరుకున్నారు అక్కడ హజరత్ తబ్రీ సత్తా హర్ హలం బాద్షాను చేరుకున్నారు ఆయనను గురువుగా పొందారు తన స్థిర నివాసం ఎక్కడ అని బాబా ఫక్రుద్దీన్ అడగగా నీవు ప్రతిరోజు ఉదయము పళ్ళు తోముకునే వేప పుల్లను ప్రతిరోజు నీవు నిద్రించే స్థలంలో నాటుతుండాలన్నారు. ఆ వేప పుల్ల ఎక్కడ చిగురిస్తే అక్కడే నీ స్థిర నివాసం అని తెలిపారు ఆయన ఆదేశానుసారము ప్రతిరోజు వేపపులను పడుకునే ముందు ఒకచోటనాటి నిద్రించే వారు. అలా జరుగుతూ ఆయన పెనుగొండ పట్టణానికి విచ్చేశారు. పెనుగొండలో వేపపూలను నాటి నిద్రించక భూమిలో నాటిన వేప పుల్ల చిగురించడంతో పెనుగొండ పట్టణమే తనని స్థిర నివాసం అని గుర్తించారు. అప్పటినుండి పట్టణంలో ఉంటూ సమాజ శాంతి స్థాపనకై ప్రార్థనలు చేశారు తుదకు ఇక్కడే క్రీ.శ.694 సంవత్సరంలో పట్టణంలో సమాధి అయ్యారు. అప్పటినుండి శ్రీ బాబయ్య స్వామి బాబా ఫక్రుద్దీన్‌గా పిలుస్తూ హిందూ ముస్లింలు ప్రార్థనలు పూజలు చేసుకుంటున్నారు. స్వామి వారిని కొలుస్తూ తమ మొక్కలు తీరిన యెడల స్వామివారికి చక్కెర చదివించడం కొబ్బరి కాల్చడం చేస్తూ ఉంటారు దక్షిణ భారతదేశంలోని ప్రసిద్ధిగాంచిన దర్గాగా పేరు ఉంది దర్గా ఉత్సవాలకు ప్రభుత్వం నుంచి కురుసుకు ప్రత్యేక ఏర్పాట్లు కావిస్తూ మంచినీరు బందోబస్తు పోలీస్ శాఖ నుంచి ఏర్పాట్లను చేస్తూ నగర పంచాయతీ నుంచి పరిశుభ్రత కార్యక్రమాలు ఏర్పాటులో కార్యక్రమాలలో సిబ్బంది నిమగ్నమై ఉన్నారు.

25 నుంచి ద్వాదశ జ్యోతిర్లింగ ప్రతిష్ఠ..

విశాలాంధ్ర–ధర్మవరం: పట్టణంలోని మాధవనగర్ కేపీటీ స్ట్రీట్ చెలిమి వద్ద ఈనెల 25వ తేదీ నుండి 29వ తేదీ వరకు శ్రీ సీతా రామ లక్ష్మణ పంచముఖ ఆంజనేయ స్వామి ద్వాదశ జ్యోతిర్లింగ ప్రతిష్ట మహోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆలయ గౌరవాధ్యక్షులు గడ్డం పార్థసారథి, పళ్లెం వేణుగోపాల్, సోలిగాళ్ళ వెంకటేశులు, అధ్యక్షులు బండారు శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు సుందరేషన్, కార్యదర్శి పామయ్యగారి లక్ష్మీనాథ్ తెలిపారు. 25న గోపూజ, గంగపూజ కంకణ ధారణ, కలశ స్థాపన, రుద్రాభిషేకం, మహాగణపతి, రుద్ర, దుర్గ మన్య హోమాలు, 26న ప్రాతః దీక్ష, ఖాండా హోమాలు, 27న కలశపూజ, శివాభిషేకం, అరుణ, దీక్ష, నవగ్రహ, నక్షత్ర హోమాలు, 28న కలశ పూజ, రుద్ర, త్రిశతి నామముల పూజ, వివిధ హోమాలు, విగ్రహముల స్థాపన, 29న కలశపూజ ప్రాణ ప్రతిష్ట, పంచామృతాభిషేకం, అలంకరణ,అష్టోత్తర నామపూజ, పూర్ణాహుతి, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ సహకార దర్శి కోటం హేమంత్ కుమార్, కోశాధికారి వెంకట నరసింహులు, సహా కోశాధికారులు నాగభూషణం, రంగనాయకులతో పాటు సభ్యులు పాల్గొన్నారు.

గర్భిణులకు పండ్ల పంపిణీ

విశాలాంధ్ర–ధర్మవరం: పట్టణంలోని సాయి నగర్లో గల అర్బన్ హెల్త్ సెంటర్లో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆదివారం గర్భిణులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు తల్లం నారాయణమూర్తి మాట్లాడుతూ ఈ సేవా కార్యక్రమాన్ని పి. జే. గజేంద్ర తన తల్లి జ్ఞాపకార్థం నిర్వహించినట్లు తెలిపారు. మెడికల్ ఆఫీసర్ శ్వేత, తల్లం నారాయణమూర్తి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు మానసికంగా ప్రశాంతంగా ఉంటూ ఆరోగ్య పరీక్షలను ఎప్పటికప్పుడు చేయించుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే సుఖ ప్రసవం చేయించుకోవాలని సూచించారు. తదుపరి మెడికల్ ఆఫీసర్ శ్వేత మానవతా సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి చిన్నప్ప, సహాయ కార్యదర్శి మంజునాథ్, డైరెక్టర్లు కృష్ణయ్య, చంద్రశేఖర్, బాలసుబ్రమణ్యం, కరుణాకర్, జగ్గా వేణుగోపాల్‌పాల్గొన్నారు.

కొవ్వొత్తుల ర్యాలీతో నిరసన ..

విశాలాంధ్ర–ధర్మవరం: కొన్ని రోజులుగా అంగన్వాడీ కార్యకర్తలు దీర్ఘకాలిక సమస్యలపై వివిధ రూపాల్లో నిరసనలు తెలియజేస్తున్నారు. అయినా రాష్ట్ర ప్రభుత్వం నుండి స్పందన రాకపోవడం పట్ల అంగన్వాడి కార్యకర్తలు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం సాయంత్రం స్థానిక సీఐటీయూ కార్యాలయం వద్ద నుండి అంగన్వాడీ కార్యకర్తలు సిఐటియు నాయకులు కార్యకర్తలు, కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించి తమ నిరసన తెలిపారు. అనంతరం అంగన్వాడీ సంఘం నాయకురాలు పోతక్క, దీన, మాంచాలని దేవి, అనిత, కృష్ణవేణి, భువనేశ్వరి, సిఐటియు నాయకులు ఆదినారాయణ, అయూబ్ కాన్ మాట్లాడుతూ గత 12 రోజులుగా దీక్షలు చేస్తున్న ప్రభుత్వం మొండివైఖరి మానుకోలేదని, మా సమస్యలు పరిష్కరించేంత వరకు తమ పోరాటాలు ఆపమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

అధికారంలోకి వచ్చిన సమస్యల పరిష్కారం

జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి

విశాలాంధ్ర–ధర్మవరం: పట్టణంలోని 40 వార్డుల ప్రజల సమస్యలను అధికారంలోకి వచ్చిన వెంటనే తప్పక పరిష్కరిస్తామని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఆదివారం వారు పట్టణంలోని ఒకటవ వార్డు గూడ్ సెట్ కొట్టాలో, 40వ వార్డు గుట్ట కింద పల్లి లో సేవ్ ధర్మవరం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు ఇంటింటా తిరుగుతూ ప్రజల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఆ వార్డు తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. కొందరు వృద్ధులు తమకు కొన్ని నెలలుగా పెన్షన్ రాలేదని, వార్డుల్లో రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థ అస్సలు బాగాలేదని వాపోయారు. సమస్యలన్నీ అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తి దశలో పరిష్కరిస్తామని చిలకం హామీ ఇచ్చారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలంతా జనసేన పార్టీ, తెలుగుదేశం పార్టీలకు సహకరించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార వికాస విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెస్త శ్రీనివాసులు, బత్తలపల్లి మండల కన్వీనర్ రవి, పట్టణ నాయకులు అడ్డగిరి శ్యామ్, సభ్యులు కడపల సుధాకర్ రెడ్డి, టోపీ సాబ్, జీవి, వెంకటేష్, షఫీ, రాజు, ప్రకాష్, సుధాకర్, కుమార్, స్వామి, మిర్యాల లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

వ్యాసరచన విజేతలకు బహుమతులు

విశాలాంధ్ర–ధర్మవరం: పుట్టపర్తి సాయిబాబా 98వ జన్మదిన వేడుకల సందర్భంగా ఇటీవల వ్యాసర వ్యాసరచన పోటీలను జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. ప్రతిభ చాటిన విద్యార్థుల ఫలితాల జాబితాను వెలువడించారు. ఆదివారం పుట్టపర్తిలో ధర్మవరం సమితి ఆధ్వర్యంలో 57 పాఠశాలలు పాల్గొన్నాయి. ఇందులో బత్తలపల్లి విద్యా జ్యోతి స్కూలుకు చెందిన జి నవ్యశ్రీకి స్టేట్ వైడ్ బ్రాంచ్ మెడలు ప్రదానం చేశారు. జిల్లా వారిగా బహుమతి ప్రధానోత్సవంలో శ్రీ సత్య కృప డిగ్రీ కాలేజీ కు చెందిన సాయి కీర్తి, ఇంగ్లీష్ లాంగ్వేజ్‌లో రెండవ బహుమతి సాధించగా, జే.అయిషా తెలుగు లాంగ్వేజ్‌లో రెండవ బహుమతి సాధించింది. తదుపరి బాలవికాస్ వ్యాసరచన పోటీల్లో ధర్మవరం మార్కెట్ వీధిలో ఉన్న ప్రణవసాయి స్కూల్ విద్యార్థులు పి. జాహ్నవి, ఎస్.ఐసా కౌసర్, డి.మీనాక్షి, డి.హర్షితరెడ్డి కాగా, జీవన స్కూల్ నుండి ఎస్.వజ్ర సింధూరికా ప్రశంసాపత్రాలు, మెమొంటోలు కైవసం చేసుకున్నారని నిర్వాహకులు తెలిపారు.

ఘనంగా శ్రీవారి గరుడోత్సవ వేడుకలు..

విశాలాంధ్ర–ధర్మవరం: పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో ఆదివారం ముక్కోటి ఏకాదశి వేడుకలు అత్యంత వైభవంగా విజయవంతం కావడంతో ఆదివారం శ్రీవారిని సతీ సమేతంగా ప్రత్యేక పల్లకిలో వివిధ పూలమాలతో అలంకరించి పురవీధుల్లో ఊరేగించారు. ఉదయాన్నే స్వామివారికి ప్రాతక్కాల ఆరాధన అర్చకులు కోనేరాచార్యులు, మకరంద బాబు, భాను ప్రకాష్, చక్రధర్లు వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ నిర్వహించారు. ఈ గరుడోత్సవానికి ఉభయ దాతలుగా కీర్తిశేషులు మోకా చిన్న వెంకటసుబ్బయ్య మనవడు ఎం. రాఘవేంద్ర రవితేజ–హైదరాబాదు వారు విరాళంగా రూ.25,116 అందజేశారు.శ్రీవారి రథోత్సవాన్ని ఉభయ దాతలు, అర్చకులు, ఆలయ కమిటీ వారు లాగి ప్రారంభించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఆలయ ఈవో వెంకటేశులు, వైస్ చైర్మన్ కుండా చౌదయ్య, ఆలయ మేనేజర్ రామ శాస్త్రి, పాలకమండలి సభ్యులు జగ్గా జయలక్ష్మి, సరన సౌందర్య లహరి, గిరిరాజు మహాలక్ష్మి, సత్రశాల అశ్వర్థ నారాయణ, పోరాల్ల పద్మావతి, దాడి తోట సునీత, అన్నమయ్య సేవా మండలి అధ్యక్షులు పొరా ళ్ళ పుల్లయ్య తోపాటు అధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొన్నారు.

డిగ్రీ కాలేజీలో ఏర్పాటుకు కృషి చేయండి

విశాలాంధ్ర–లేపాక్షి: హిందూపురం, లేపాక్షి, చిలమత్తూరు మండలాల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు ఏర్పాటు కు కృషి చేయాలని లేపాక్షిలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో శనివారం రాత్రి ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ హిందూపురం, లేపాక్షి చిలమత్తూరులో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలని కోరారు. నియోజకవర్గంలో ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలో వేల రూపాయలు ఫీజులు విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుండి లాక్కుంటున్నారన్నారు. ఇప్పటికైనా బడుగు బలహీన వర్గాల విద్యార్థులు చదువుకోవడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. బాలకృష్ణ ఎన్నికల అనంతరం తప్పకుండా డిగ్రీ కళాశాల నిర్మిస్తామని హామీ ఇచ్చారు.

గజదొంగల ప్రభుత్వాన్ని సాగనంపాలి..

- భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్ - టీడీపీలోకి చేరికలు

విశాలాంధ్ర–బత్తలపల్లి: రాష్ట్రంలోపైన ఒక దొంగపాలన సాగిస్తుంటే... నియోజకవర్గాల్లో గజదొంగలుగా ఎమ్మెల్యేలు మారారని ధర్మవరం టీడీపీ నియోజకవర్గ బాధ్యుడు పరిటాల శ్రీరామ్ అన్నారు. ఆదివారం బత్తలపల్లి మండలం డి.చెర్లోపల్లి గ్రామంలో బాబు ష్యూరిటీ–భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన వైసిపి నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. పరిటాల శ్రీరామ్ వారికి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. దరూరు రామకృష్ణ, మోదుపల్లి నారప్ప, దరూరు వెంగనాయుడు, వెంకటనారాయణ, దరూరు వెంకటరాముడు, జక్కినేని మల్లికార్జున, వెంకటస్వామి, సుబ్బరాము, నారాయణ, లోకేష్, సింగనమల. నారాయణ, సింగనమల శ్రీనివాసులు ఉన్నారు. పాత నేతలు కొత్త నేతలతో కలిసి పార్టీ విజయం కోసం కృషి చేయాలని సూచించారు. టిడిపి పై నమ్మకంతో వచ్చిన ప్రతి ఒక్కరికి తగిన ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు. డీ.చెర్లోపల్లి గ్రామం మొదటి నుంచి టిడిపికి కంచుకోటగా ఉందని మా నాన్న పరిటాల రవీంద్ర గారితో కూడా ఈ గ్రామానికి ఎంతో అనుబంధం ఉందని గుర్తు చేశారు. మరోవైపు స్థానిక నాయకు లతో కలిసి ఇంటింటికి వెళ్లి మినీ మేనిఫెస్టోకు సంబంధించిన పథకాలను వివరించారు. పథకాల ప్రాధాన్యతను వాటి వల్ల కలిగే లబ్ధిని ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి రాగానే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ఉంటుందని, ప్రతినెలా రూ.1500 రూపాయల ఆర్థిక సాయం అందుతుందని, అలాగే ఏటా మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేస్తామని చెప్పారు. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ అమ్మకు వందనం పేరుతో రూ.15 వేల రూపాయలు ఆర్థిక సాయం అందుతుందన్నారు. ముఖ్యంగా రైతులకు ప్రతి ఏటా పెట్టుబడి సాయం కింద రూ.20 వేల రూపాయలు అందిస్తామన్నారు. మరోవైపు ధర్మవరం నియోజకవర్గంలో ఒక సామాన్యుడు ఇళ్లు కట్టుకోవాలన్నా కూడా ఇసుక దొరకని పరిస్థితి నెలకొందని అదే ఇసుక వైసిపి నాయకులకు ఒక ఆదాయ వనరుగా మారిందన్నారు. ధర్మవరం నియోజకవర్గంలో ఎక్కడ చూసినా కబ్జాలు, దందాలు, ఇసుక అక్రమ రవాణా కనిపిస్తున్నాయని అన్నారు.

నా మాటే శాసనం..

నన్ను వ్యతిరేకిస్తే టిసి ఇచ్చి ఇంటికి పంపుతా... కేజీబీవీ ఎస్ఓ నిర్వాహకం..

విశాలాంధ్ర–చిలమత్తూర్ రూరల్: అభం శుభం ఎరగని ఎనిమిదో తరగతి విద్యార్థిని గౌతమి హాస్టల్లో తప్పు చేసిందని ఆగ్రహంతో ఊగిపోయి నా మాటే శాసనం నన్ను వ్యతిరేకిస్తే టీసీ ఇచ్చి ఇంటికి పంపుతా అంటూ ఎస్ఓ ఏకంగా టిసి ఇచ్చిన సంఘటన చిలమత్తూరు లో కలకలం రేపింది గౌతమి చిన్న వయసు లోనే తల్లిదండ్రులను కోల్పోయింది. అవ్వ తాతల వద్ద ఉంటూ ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి వరకు విద్యనభ్యసించింది దీంతో ప్రభుత్వ కేజీబీవీ హాస్టల్లో ఆరవ తరగతికి చేరింది. అప్పటినుండి విద్యను అభ్య సిస్తూ ఎనిమిదవ తరగతికి వచ్చింది అయితే ఆ విద్యార్థిని క్రమశిక్షణ సరిగా లేదంటూ ఎస్ఓ ఈనెల 19న టిసి ఇచ్చి ఇంటికి పంపేసింది. ఈ అంశాన్ని ప్రశ్నిం చేందుకు బాలికల తల్లిదం డ్రులు లేకపోవడం తో ఆ విద్యార్థిని విదభ్యాసం అగమ్య గోచరంగా మారింది. మండల కేంద్రంలోని భైరవకుంట సమీపంలో కస్తూరిబా గాంధీ బాలికల పాఠ శాల జరిగిన ఉదంతం ఇది. అయితే హాస్టల్‌లో తన ప్రవర్తన సరిగా లేదంటూ సంబంధిత ఎస్ఓ అసభ్య పదజాలా లతో దూషించిందని గౌతమి ఆరోపిస్తున్నది, తల్లిదండ్రులు లేకపోవడంతో ఓ వ్యక్తి ఆ విద్యార్థిని గతంలో హాస్టల్లో చేర్పించాడు అదే వ్యక్తితో పిలిపించి నిబంధనలు ప్రకారం నాకు ఇష్టం లేదంటూ విద్యార్థినితో ఓ లెటర్ రాయించుకొని టి సి ఇచ్చి ఇంటికి పంపింది ఎస్ఓ.. అభం శుభం తెలియని ఆ చిన్నారి గౌతమి ఘటన పలువురికి తెలిసింది, ఆ నోట ఈ నోట మీడియాకి చేరడంతో ఎస్ఓతో ఆరా తీయగా ఆ విద్యార్థిని ఇష్టపూర్వకంగానే టి సి ఇచ్చి పంపానని చెబుతోంది. అయితే ఆ విద్యార్థిని ప్రశ్నించగా నన్ను బలవంతంగా టీసీ ఇచ్చి పంపించారని కన్నీటి పర్యంతమైంది. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, విద్యార్థి సంఘాలు స్పందించి న్యాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

వైఎస్ఆర్ బీమా అందజేత...

విశాలాంధ్ర–డి.హీరేహాళ్: మండలంలోని పులకుర్తి గ్రామంలో అంబాపురం వంద్రప్ప(46) వ్యక్తి శనివారం సాయంకాలం ఆకస్మిక మరణం చెందారు. ఆదివారం ఈ విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కాపు రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు వైస్సార్ బీమా లక్ష రూపాయలు మృతుని కుటుంబానికి వర్తించడం జరిగింది. ఆ కుటుంబానికి దహన సంస్కారాలకు తక్షణ సాయం కింద రూ.10,000 వైసిపి నాయకులు అందజేశారు. అలాగే కాపు రామచంద్రారెడ్డి ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షుడు చంద్ర, ఉప సర్పంచ్ లక్ష్మణ, సున్నం జాంబన్న, నాగరాజు, వీరేష్, వెల్ఫేర్ అసిస్టెంట్ దివ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హనుమద్ వ్రతం..

విశాలాంధ్ర–డి.హీరేహాళ్: శ్రీమురడి ఆంజనేయస్వామి దేవస్థానంలో ఆదివారం హనుమద్ వ్రతంను ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు వేకవ జామున సుప్రభాత సేవ, పంచామృత అభిషేకము, పుష్ప అలం కరణ, వస్త్రఅలంకరణ, నవకలశ స్థాపన, మన్యుసూక్త హోమం, సుదర్శన హోమం, మన్యు సూక్త పారాయణం, మహా మం గళహారతి, సాయంకాలం ముత్యాల పల్లకి సేవను అత్యంత వైభవంగా నిర్వహించారు. చుట్టుపక్కల పట్టణ, గ్రామీణ ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

శ్రీరాముని అక్షింతలు ఊరేగింపు.....

విశాలాంధ్ర–రొళ్ల: జనవరి 22న అయోధ్యలో జరిగే శ్రీరాముని విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో అయోధ్య నుండి వచ్చిన అక్షింతలను ప్రతి హిందూ కుటుంబానికి చెర వేసే బాధ్యత హిందువులపై ఉందని భాజపా కిషన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం.ముద్దరాజు, హిందూపురం పార్లమెంటు మెడికల్ సెల్ అధ్యక్షుడు డాక్టర్.నాగేంద్ర తెలిపారు. ఆదివారం అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను గ్రామ పంచాయతీలోని ఏడు గ్రామాలకు వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. అదేవిధంగా తొలుత రత్నగిరి శ్రీరాముని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అక్షింతలను ఊరేగింపుగా అన్ని గ్రామాలకు వెళ్ళగా గ్రామంలో ఉన్న మహిళలు ప్రజలు స్వాగతం పలికారు. హిందూ ధర్మం గురించి అక్షింతలు కరపత్రాలు ఆహ్వాన పత్రికలను వితరణ గురించి ప్రతి గ్రామానికి ప్రతి ఇంటికి ఏ విధంగా చేర్చాలని సూచించారు. ఈ అక్షింతలను చేరవేసే కార్యక్రమంలో అందరిని భాగ్యస్వామి చేసుకొని ముందుకు సాగాలని కోరారు.

కేంద్రమంత్రి దేవిసింగ్ చౌహాన్‌కు సన్మానం

విశాలాంధ్ర–అగళి: లేపాక్షిలో జరిగిన వికసిత్ భారత్ కార్యక్రమం లో భాగంగా కేంద్ర సమాచార శాఖ సహాయ మంత్రి దేవి సింగ్ చౌహాన్‌ని రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి సమక్షంలో కిసాన్ మోర్చా రాయలసీమ జోన్ ఇంచార్జ్ చంద్రశేఖర్ పూర్వ జిల్లా అధ్యక్షులు వజ్ర భాస్కర్ రెడ్డి, హిందూపురం అసెంబ్లీ కన్వీనర్ ఆదర్శ కుమార్, హిందూపురం భారతీయ జనతా పార్టీ నాయకులు పిడి పార్థసారథి ఆయనను కలిసి ఘనంగా సన్మానించారు.

శ్రీకృష్ణదేవరాయల పాలన చిరస్మయం...

విశాలాంధ్ర–బుక్కపట్నం: శ్రీ కృష్ణదేవరాయ పాలన చిరస్మనీయమని రాష్ట్ర కాపు సంఘం నాయకులుదాసరి రాము, సినీ నటులు పృథ్వీరాజ్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో బలిజ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీకృష్ణదేవరాయల కాంస్య విగ్రహ ప్రారంభోత్సవ కార్యక్రమాన్నిఘనంగా నిర్వహించారు. ఈ ప్రారంభోత్సవానికి రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి నుంచి కాపు సంఘం నాయకులు విచ్చేసి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కృష్ణదేవరాయల పాలన ఆదర్శనీయమని, ఆయన పాలన ఒక స్వర్ణ యుగమని, రాయల పాలనలో చెరువులు తవ్వించి, రతనాల పాలన ప్రజలకు అందించారని స్వర్ణ పాలన అంటే శ్రీకృష్ణదేవరాల పాలనని ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో ప్రజల పాల్గొన్నారు.

SRI VANI DEGREE AND PG COLLEGE
Affiliated to SKU,Anantapuram
N.H.44,Kakkala Palli Cross,Near Saakshi Press,
Ananthapuram-515002(AP)Ph:8977550486

ADMISSION NOTIFICATION FOR SPOT ADMISSIONS & CATEGORY 'B'SEATS

Applications are invited from the eligible candidates for the academic year 2023-24 under Spot admissions & Category "B"Seats into the First year M.Sc (Computer Science),M.S.W.(Social Work)& M.Sc.(Biochemistry) Courses. Applications issue on wards 22-12-2023,last date 27-12-2023.

COURSE	VACANT SEATS SPOT	CATEGORY 'B' SEATS
M.SC (Computer Science)	30	8
M.S.W. (Social Work)	9	8
M.Sc (Biochemistry)	27	6

Eligibility: As per the guide lines issued by APSCHE

ముగిసిన వైకుంఠ ఏకాదశి వేడుకలు..

విశాలాంధ్ర–ధర్మవరం: పట్టణంలోని శ్రీనివాస నగర్లో గల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి మహోత్సవ వేడుకలు ఈనెల 22వ తేదీ నుండి 24వ తేదీ వరకు అత్యంత వైభవంగా ఆలయ అభివృద్ధి కమిటీ వారు నిర్వహిస్తున్నారు. మొదటి రెండు రోజులు అంకురార్పణ కలశ స్థాపన తిరుమంజన సేవ కుంకుమార్చన, మూలవిరాట్ స్వామి వారికి పంచామృతాభిషేకం, విశేష అలంకరణ అర్చన చేశారు. ఆదివారం ఉదయం 10 గంటల నుండి శాంతి హోమం, కలశ ఉద్వాసన, కలశోదక మార్జన, పూర్ణాహుతి నిర్వహించారు. అర్చకులు రాజేష్ ఆచార్యులు మోహన్‌స్వామి వారికి చేసిన ప్రత్యేక అలంకరణ అందరినీ ఆకట్టుకుంది. వందలాదిమంది స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అభివృద్ధి కమిటీ వారు భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించారు. చెన్నం శెట్టి నాగ భూషణం, కీర్తిశేషులు లక్ష్మీదేవి జ్ఞాపకార్థం, కుమారులు నాగరత్నమ్మ, చెన్నంశెట్టి జగదీశ్వర ప్రసాదులు రూ.55,216లు, కీర్తిశేషులు దాసరి పెద్ద వెంకటేశులు, కీర్తిశేషులు దాసరి కేశమ్మ జ్ఞాపకార్థం వీరి కుమారులు రమాదేవి దాసరి వెంకటేశులు (చిట్టి) అండ్‌సన్స్ రూ.25, 016లు ఇచ్చారని తెలిపారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్, చెన్నం శెట్టి శ్రీనివాసులు, జింక రాజేంద్రప్రసాద్, చెన్నం శెట్టి రమేష్‌కుమార్ పాల్గొన్నారు

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, సోమవారం 25,డిసెంబర్ 2023

మట్టి మాఫియా

- పెట్రేగిపోతున్న మట్టి బకాసురులు
- ముడుపులతో సర్దిపెట్టుకొని చూసిచూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు
- నామ మాత్రంగా అధికారుల తనిఖీలు

విశాలాంధ్ర - శింగనమల : శింగనమల మండల పరిధిలోని నాగలగుడం సమీపంలోని కదిరప్ప గుట్ట, మట్టి మాఫియాతో తరిగిపోతోంది. పంచాయితీ అప్రూవల్ గాని, రెవెన్యూ అధికారుల అనుమతులుగాని లేకుండా అనధికారికంగా మట్టిని అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారు. మట్టికాసుల వర్షం కురిపి స్తున్నా, ఏ అధికారి కూడా మట్టి మాఫియా పై చర్యలు తీసుకున్న పాపాన పోలేదని, అధికారుల కళ్లేదుటే ఇంత తతంగం జరుగుతున్నా కూడా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ ప్రైవేట్ వ్యక్తులు జేబులు నింపుకుంటున్నారని ,అధికారులు నామమాత్రంగా తనిఖీల పేరుతో మిన్న కుండిపోతున్నారని, ఏ అధికారి మట్టి మాఫియా వారిని ప్రశ్నించిన దాఖలాలు లేవని, ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు, టిప్పర్లతో మట్టిని తోలుతుంటే రోడ్డు కిరువైపులా ఉన్న తోటలకు మట్టి చుట్టుకుని పంట పొలాలు నాశనం అవుతున్నాయని, పంటలు దిగుబడి పూర్తిగా తగ్గిపోయిందని,రైతులు వాపోతున్నారు, పంట పొలాల నాశనం అవుతున్నాయని రైతులు మట్టితోనే టిప్పర్లను అడ్డగిస్తుంటే రాత్రి వేళల్లో టిప్పర్లతో తోలుతున్నారని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఒకపక్క కొండలు తరుగుతుంటే మూగజీవాలు మే పుకొనేందుకు పశువులు, గొర్రెలు, మేకలకు, మేత కరువైపోతుందని పశుపోషకులు వాపోతున్నారు, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

తహసీల్దార్ వివరణ.. మట్టి తోలకంపై తహసిల్దారు ఈశ్వరమ్మ ను వివరణ కోరగా మండల వ్యాప్తంగా ఎవరికి ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని తెలిపారు.

27న జరిగే సమ్మె జయప్రదం చేయండి

విశాలాంధ్ర - కదిరి : మున్సిపల్ కార్మికుల సమస్యలపై ఈ నెల 27 న సమ్మెను జయప్రదం చేయాలనీ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి అంజనేయులు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.ఆదివారం స్థానిక మున్సిపల్ కార్యాల యం నుండి టవర్ క్లాక్ వేమారెడ్డికూడలి, అంబేద్కర్ కూడలి నుండి మున్సిపల్ కార్యాలయం వరకు ఏఐటీ యూసీ జిందాబాద్ అంటూ తమ న్యాయమైన డిమాండ్లు తక్షణం నెరవేర్చే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, లేనిపక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టే ప్రభుత్వానికి బుద్ధి వచ్చేలా గుణపాఠం చెప్పి తీరుతామ న్నారు. మున్సిపల్ కార్మికుల మున్సిపల్ యూనియన్ నాయకులు,నాగరాజు,ఏఐవైఎఫ్ జిల్లా ఆర్గనైజర్ నరసింహులు,సూరి,ఓబులేసు, హేమంతు,కృష్ణ ప్రసాద్, శ్రీనివాసులు, రాజా, నరసింహులు, గంగాద్రి, నారాయణ, రాజు, లోక్ నాథ్,రంగయ్య,రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో కల్లుగీత కార్మికుడు మృతి

విశాలాంధ్ర - తాడిమర్రి : మండల పరిధిలోని కునుకుంట్ల గ్రామంలో ఈడిగ కోదండ రాములు(60) ఆదివారం గుండె నొప్పి రావడంతో 108లో కునుకుంట్ల గ్రామం నుంచి అనంతపురం ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు తీసుకెళ్లారు. వైద్యులు చికిత్స నిర్వహిస్తుండగా చని పోయాడు. ఈయనకు కొడుకు, కోడలు, మనవడు, మనవరాలు వీరందరూ ఈయన పని మీదనే ఆధారపడి జీవిస్తున్నారు. కావున ప్రభుత్వం ఈ గీత కార్మికుడు కుటుంబాన్ని ఆదుకోవాలని కునుకుంట్ల గ్రామ ప్రజలు కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

ప్రాచీన సాంప్రదాయాలను కాపాడుదాం

విశాలాంధ్ర-కొత్తచెరువు: ప్రాచీన సాంప్రదాయాలను ప్రతి ఒక్కరు కాపాడుకోవాలని సత్యసాయి జిల్లా కురుబ సంఘం అధ్యక్షులు సామకోటి ఆదినారాయణ తెలిపారు. మండల పరిధిలోని లోచర్ల గ్రామంలో ఆదివారం కురుబ కులస్తులు నిర్వహించిన గుడి కట్ల సంబరాల కార్యక్రమానికి ఈయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. సాంప్రదాయపద్ధంగా నిర్వహిస్తున్న ఈ సంబరాల్లో భాగంగా మునీర్ అప్ప ,లోచర్లప్ప, బీరప్ప ,దాదులూరు, గోల పల్లయ్య, స్వాములకు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో కురువ కుటుంబ సభ్యులు గుడికట్లు సంబరాలను అత్యంత వైభవంగా నిర్వహించారని వారిని అభినందిస్తున్నామన్నారు. గత పురాతన కాలంలో నిర్వహించిన పోరాట యోధుల చరిత్రను కురుబల సాంప్రదాయాలను తెలియ చెప్పడం జరిగిందన్నారు. కురుబ కులములో ఎన్నో రాజ కుటుంబాలు ఉన్నాయని వారు పాలన కూడా చేశారన్నారు. ఇలాంటి కులములో జన్మించడం పూర్వజన్మ సుకృతం అన్నారు. భావితరాలకు ఈ సాంప్రదాయాల గురించి తెలియ చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కేసని ఆదినారాయణ, గ్రామ ప్రజలు పూజారులు పాల్గొన్నారు.

ఎద్దుల బండ్ల పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రధానం

విశాలాంధ్ర-గోరంట్ల : గోరంట్ల మేజర్ పంచాయతీ పరిధిలో ఉన్న గుమ్మయ్య గారి పల్లిలో వెలసిన మారెమ్మ దేవి ట్రస్ట్ పర్యవేక్షణలో మారెమ్మ దేవి సేవా సమితి ఆధ్వర్యంలో ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని ఎద్దుల బండ్ల పోటీలు నిర్వహించారు. ఈ ఎద్దుల బండ్ల పోటీలలో 62 మంది పోటీలలో పాల్గొనగా 5 మంది విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు, అందులో మొదటి బహుమతి కొత్తచెరువు కి చెందిన చందు 40,000 రూపాయలు,మేమొంటో రెండవ బహుమతి నవీన్ కుమార్ రెడ్డి గుమ్మయ్య పల్లి 30,000 రూపాయలు, మెమొంటో, మూడవ బహుమతి గుంటిపల్లి లక్ష్మీనారాయణ 20,000 రూపాయలు, నాలుగవ నాలుగవ బహుమతి జంగల వెంకటేష్ బుక్కపట్నం 10,000 రూపాయలు ఐదవ బహుమతి ఈదులపల్లి కృష్ణారెడ్డి 5,000 రూపాయలు ను వీరందరికీ మారెమ్మ దేవి సేవా ట్రస్ట్ మరియు మారెమ్మ దేవి సేవా సమితి గుమ్మయ్య గారి పల్లి గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు,దేవాలయ కమిటీ చైర్మన్ దేవిరాజు స్వామి చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో మల్లికార్జున రెడ్డి,ప్రతాప్ రెడ్డి,శంకర, రమణ,లక్ష్మీ నారసు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత మంచినీరు సరఫరా

విశాలాంధ్ర-పెనుకొండ: బాబయ్య స్వామి 751 ఉరుసుకు విచ్చేసే భక్తులకు ఉచిత మంచినీరు సరఫరా సరఫరా కార్యక్రమాన్ని దర్గా పీఠాధిపతి తాజ్ బాబా ఆధ్వర్యంలో ఆదివారం ప్రారంభించారు. తాగునీరు సరఫరా దర్గా ప్రాంగణం దర్గా సర్కిల్ ఆర్టీసీ బస్టాండ్ ఏరియా ఎంఆర్‌ఓ ప్రాంగణం ఈద్గా ప్రాంగణం ఏరియాలలో ఎక్కడ ఎక్కడ భక్తులు ఉన్నారో అక్కడ అందరికీ మంచినీటి సరఫరా చేయుటకు వసతులు కల్పించామని తాజ్ బాబా తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మంచినీటి సరఫరా విద్యుత్ సౌకర్యము తదితర వాటి మీద దృష్టి సారించామని ఆయన తెలిపారు.

వికసిత్ భారత్ సంకల్పయాత్రను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-ముదిగుబ్బ: భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు జగత్ ప్రకాష్ నడ్డా సూచనల మేరకు, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈనెల 27 తారీఖున ప్రవేశపెట్టిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర, వ్యాన్ ద్వారా దేశం మొత్తం ప్రత్యక్షంగా ప్రసంగిస్తారు. కావున రాష్ట్రంలోనే మంత్రులు, ఎమ్మెల్యేలు,ఎంపీలు అధికారులందరూ, వికాస్ భారత్ సంకల్ప యాత్ర వికాస్ భారత సంకల్పయాత్ర వ్యాన్ మరియు ప్రతినిధులు, ప్రభుత్వంలోని అన్ని శాఖలు, విభాగాలు బూత్ వర్కర్లను మరియు గ్రామపంచాయతీ, మహిళలు రైతులు యువత ఇ లా సమాజంలోని అన్ని వర్గాల వారు పెద్ద ఎత్తున కార్యక్రమాలలో పాల్గొనేలా చూడాలని, అదేవిధంగా ఈ యాత్రను విజయవంతం చేసేందుకు ప్రతి బిజెపి కార్యకర్త కార్యక్రమాలలో పాల్గొనాలని, వికసిత్ భారత్ సంకల్పయాత్ర సత్యసాయి జిల్లా కో కన్వీనర్, మరియు భాజపా పార్టీ వ్యవసాయ రాష్ట్ర పరిశోధన కో కన్వీనర్ సోముల ప్రకాష్ నాయుడు పేర్కొన్నారు.

బాబయ్య స్వామి గంధ మహొత్సవాలను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ పట్టణంలోని హజరత్ బాబా ఫక్రుద్దీన్ ఉరఫ్ బాబాయ్య స్వామి దర్గా 751 గంధము పూజ ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరుతూ ఆదివారం దర్గా పీఠాధిపతి 22వ కుమారుడు సజ్జద్ బాబా పాత్రికేయులతో మాట్లాడుతూ 25వ తేదీ నుంచి 31వ తేదీ వరకు గంధము, దీపారాధన, పకీర్ల విన్యాసాలు, తదితర కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మేము కూడా దర్గా ఉరుసుకు వచ్చే వారికి అన్నదాన కార్యక్రమాలు తాగునీటి వసతి కల్పించనున్నామని అనేక సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని ఆయన తెలిపారు.

లేపాక్షి కి యునెస్కో గుర్తింపు కోసం కృషి చేస్తాం

కేంద్ర కమ్యూనికేషన్ శాఖ మంత్రి దేవ సింగ్ చౌహాన్ వెల్లడి

విశాలాంధ్ర-లేపాక్షి: పర్యాటక కేంద్రమైన లేపాక్షి ఆలయంను యునెస్కో గుర్తింపు కోసం కృషిఇ చేస్తామని కేంద్ర కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి దేవసింగ్ చౌహాన్ తెలిపారు. ఆదివారం ఉదయం స్థానిక లేపాక్షిలోని ఓరియంటల్ ఉన్నత పాఠశాల నందు నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసారు. అనంతరరం జరిగిన సమావేశంలో మాట్లాడుతు లేపాక్షి ఆలయంను సందర్శించిడానికి రాష్ట్రంలోనే కాకుండా ఇతర దేశాల నుండి కూడా అనేక మంది పర్యాటకులు విచ్చేస్తుంటారని, దీనిని ప్రాచుర్యంలోకి తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం చొరువ తీసుకుటుందన్నారు. ఇప్పటికే లేపాక్షిని యునెస్కో తాత్కాలిక జాబితాలో చేర్చిందని గుర్తు చేసారు. అయితే కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికి అందజేస్తామని తెలిపారు. ఇందుకోసం అందరం సమన్వయంతో పనిచేద్దామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం డిఆర్డిఏ ఆధ్వర్యంలో లబ్దిదారులకు రూ. 1.45 కోట్లు చెక్కును పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ సబ్ కలెక్టర్ అపూర్వభరత్, డిఆర్డిఏ పీడి నరసయ్య, గ్రామ సర్పంచ్ ఆదినారాయణ. వైస్ ఎంపిపి ఆంజినరెడ్డి, ఎంపిడిఓ నరసింహనాయుడు, డిప్యూటీ తహసిల్దార్ కుమార్ స్వామిరెడ్డి పాల్గొన్నారు.

దేవాలయాన్ని సందర్శించిన కేంద్ర మంత్రి ....లేపాక్షి దుర్గ వీరభద్రేశ్వర స్వాముల దేవాలయాన్ని కేంద్ర మంత్రి దేవ్ సింగ్ చౌహాన్ ఆదివారం మధ్యాహ్నం సందర్శించారు ఆయన కు దేవాలయ అర్చకులు స్వాగతం పలికి దేవాలయ విశిష్టతను తెలియజేశారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన తీర్థప్రసాదాలు అర్చకులు అందజేశారు.

విద్యార్థులకు కరాటేలో బెల్ట్ గ్రేడింగ్ లు

విశాలాంధ్ర-గోరంట్ల: గత ఏడు సంవత్సరాలు గా గోరంట్ల లో వేలాది మంది కి కరాటేలో శిక్షణ ఇస్తున్న గోన్షిరో కరాటే అకాడమీ,గోరంట్ల వారి ఆధ్వర్యంలో ఎనిమిది నెలలుగా సెన్సాయ్ రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో షిహాన్ బి కే శ్రీనాథ పర్యవేక్షణలో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు బెల్ట్ గ్రేడింగ్ అర్హతా పరీక్షలు సెన్సాయి ఆరీఫా ముఖ్య అతిదిగా,ఎస్ పి వి ఏం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ భక్తవత్సలం లాంచనంగా ప్రారంభించారు, ఈ అర్హత పోటీలలో వెన్య సౌపర్ణిక, విష్ణు ప్రియ, బాల వర్ధన్, హేమంత్, సాత్విక్ , మహీధర్ నాయక్ లు బ్రౌన్ బెల్ట్ గ్రేడ్ 1 సాధించగా, లలిత్ పర్పుల్ గ్రేడ్ , మనోజ్ఞ, సిద్దార్థ్, ధీరజ్ రెడ్డి, సాత్విక్ రెడ్డి, వరుణ్ తేజ్ రెడ్డి లు బ్లూ గ్రేడింగ్ , ప్రార్థనా రెడ్డి, సాయి కార్తీక్ లు గ్రీన్ గ్రేడింగ్, సూర్య తేజ్ ఆరంజ్ , శశాంక్, తన్విష్, మాధవీ కుమారి, యాఘవి,ఢిల్లీ కుమార్,హర్ష వర్ధన్ ఎల్లో గ్రేడింగ్ సాధించారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేసి,గోరంట్ల లో కరాటే అభివృద్ధి కి తాము తమ వంతు సహకారం అందజేస్తామని ఆర్గనైజర్ త్రివిక్రమ్ తెలియ జేశారు,

ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-గుడిబండ: మండల వ్యాప్తంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు వేడుకలు నిర్వహించారు. కొంకల్లు, గ్రామ పొలిమేరలో వెలసిన ఆంజనేయస్వామి దేవాలయంలో స్వామివారినీ ప్రత్యేక అలంకరణలో అలంకరించి అభిషేకం,ఆకుపూజ, మహామంగళ హారతి,నిర్వహించి గ్రామంలోని ప్రజలు స్వామివారికి భక్తిశ్రద్ధలతో మహిళలు అధికసంఖ్యలో పూల హారతి నిర్వహించారు.మండలంలోని తిమ్మాలాపురం, మద్దనకుంట,కురుభరపల్లి,గ్రామాలలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహించారు.

అంబరాన్నంటిన స్వర్ణోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - అగళి : మండల పరిధిలోని మధూడి ఉన్నత పాఠశాల ఆవరణంలో ఆది వారం పాఠశాల స్వర్ణోత్సవ వేడుకలను పూర్వ విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. 1973 లో పాఠశాల స్థాపించి 2023 సంవత్సరానికి 50 వసంతాలు పూర్తి చేసు కొన్నా తరుణం లో 50 సంవత్సరాల కాలం లో పాఠశాలలో విద్యాభ్యాసం చేసిన పూర్వ విద్యార్థులు స్వర్ణోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. స్వర్ణోత్సవ వేడుకలు పండుగ వాతావరణం లో జరుపుకున్నారు. వేలాదిమంది పూర్వ విద్యార్థులతో ఆ ప్రాంగణం నిండిపోయింది.ఈ పాఠశాల స్వర్ణోత్సవ వేడుకలకు 1973 నుంచి పాఠశాలలో చదివిన విద్యార్థులు,గురువులను ఆహ్వానించి బ్యాచ్ ల వారిగా వేదికపై శాలువా కప్పి గురువులను పూలమాలలు మెమొంటోలు మొక్కలు ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఒకేసారి పాత స్నేహితులందరూ ఒకే వేదికపై చేరడంతో ఆనాటి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానో పాధ్యాయుడు దాసే గౌడ మాట్లాడుతూ ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు సుమారు 8 మంది డాక్టర్లు,5మంది చార్టెడ్ అకౌంటెంట్లు సుమారు 400 మంది ఇంజనీర్లు, సాఫ్ట్ వేర్ ఇంజనీర్లు 10మంది పోలీస్ శాఖలోనూ, 10 మంది పి హెచ్ డి డాక్టరేట్స్ ఇస్రోలో సైంటిస్ట్ 70 మంది దాకా ప్రభుత్వ టీచర్లు,స్థిరపడి దేశ విదేశాల్లో కూడా ఉద్యోగాలు చేస్తూ మధు డి ఉన్నత పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్నారు.పూర్వ విద్యార్థుల సహకారంతో సైన్స్ ల్యాబ్ ఎక్విప్ మెంట్స్, కంప్యూటర్ ల్యాబ్,స్పోర్ట్స్ మెటీరియల్,స్పోర్ట్స్ డ్రెస్సెస్, సీసీ కెమెరాలు, కిచెన్ షర్ట్స్ పాఠశాలకు అవసరమైన సదుపాయాలను కల్పించార న్నారు. అనంతరం ఈ పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయులైన ఈరన్న రామిరెడ్డి, చంద్రమోహన్ రెడ్డి రమేష్,రామకృష్ణారెడ్డి, కృష్ణప్ప గురూజీ,మహబూబ్ బాషా, కే టీ హనుమంతరా యప్ప, జగదీశ్వర్, వీర నారాయణస్వామి బాలకృష్ణారెడ్డి,జయకృష్ణ గంగమ్మ,అంబికా,కమలమ్మ చాంద్ బాషా, నాగరాజు, రంగన్న, భవాని, సుధాకర్ శివశంకర్, కృష్ణమూర్తి,వీరారెడ్డి వెంకటరాముడు,నారాయణప్ప,వేణుగోపాల్ ప్రకాష్ రెడ్డి,అక్కలప్ప,రాజశేఖర్, సత్యనారాయణ సోమశేఖర్, వెంకట శివలను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు.విద్యార్థులు ఏర్పాటుచేసిన సాంస్కృతికకార్యక్రమాలు గ్రామస్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

అవినీతిలో కూరుకుపోయిన వైసీపీ ప్రభుత్వం

విశాలాంధ్ర-కొత్తచెరువు: రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అవినీతి అక్రమాలకు నిలయంగా మారిందని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని బైరాపురం పంచాయతీలోని ఓబుల్ దేవరపల్లి, సాయి నగర్ క్రాస్ లో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ అనే కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. గ్రామంలో ప్రతి ఇంటా తిరిగి షూరిటీ బాండ్ లోని ఆ గ్రామాల్లోనే ప్రజలకు పంపిణీ చేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేయడం జరుగుతుందన్నారు. టిడిపికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇసుక మట్టిని అమ్ముకొని కోట్ల రూపాయలని కొల్లగొట్టుకుంటున్నారన్నారు. అలాగే విద్యుత్ చార్జీలు రవాణా నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెంచడంతో పేద మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదన్నారు. ఏ గ్రామానికి వెళ్లాలన్న రోడ్లు సక్రమంగా లేకపోవడంతో వాహనాల ప్రయాణించాలంటే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అనంతరం ఓబుల దేవరపల్లి గ్రామానికి చెందిన కాటుమయ్య ,కొడుకు లోకేష్, ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బండ్లపల్లి లో జరిగిన శ్రీమంతం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాసులు, మండల కన్వీనర్ రామకృష్ణ ,టౌన్ కన్వీనర్ ఒలిపి శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ కిష్టప్ప , గోపాల్ రెడ్డి, శంకరప్ప, చెన్నారెడ్డి, లక్ష్మీనారాయణ ,కేస్ అప్ప ,సురేష్ , సుధాకర్ , భక్తవత్సలం నాయుడు, డ్రైవర్ కేసప్ప ,సూరి ,పెద్దన్న ,శంకర, తదితరులు పాల్గొన్నారు.

ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా మహాసభను జయప్రదం చేయండి

ఏపీ చేనేత కార్మిక సంఘం కార్యదర్శి వెంకటనారాయణ

విశాలాంధ్ర-ధర్మవరం: సోమందేపల్లిలో జనవరి 17వ తేదీ ఉదయం 10:30 గంటలకు వెంకటేశ్వర కళ్యాణ మండపం లోఏపీ చేనేత కార్మిక సంఘం మొదటి మహాసభను నిర్వహిస్తున్నామని ఈ సభకు అధిక సంఖ్యలో చేనేతరు పాల్గొని జయ ప్రదం చేయాలని ఏపీ చేనేత కార్మిక సంఘం కార్యదర్శి వెంకటనారాయణ, అధ్యక్షులు వెంకటస్వామి పేర్కొన్నారు. ఆదివారం కదిరి గేటు వద్ద గల నేతన్న విగ్రహం వద్ద మహాసభకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ సభకు సభాధ్యక్షులుగా వెంకటనారాయణ, ముఖ్య అతిథులుగా ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకా చలపతి, సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి పామిశెట్టి గోవిందు, సిపిఐ ధర్మవరం నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు, ఏపీ చేనేత కార్మిక సంఘం తాలూకా అధ్యక్షులు గుర్రం వెంకటస్వామి, సోమందేపల్లి సిపిఐ మండల కార్యదర్శి బాలస్వామి తదితరులు పాల్గొంటారని తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ 11 రకాల రిజర్వేషన్ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, చేనేత అడ్వైజర్ బోర్డును పునరుద్ధించాలని, ఎన్ఫోర్స్మెంట్ కార్యాలయమును ధర్మవరంలో ఏర్పాటు చేయాలని, చేనేతపై జిఎస్టి రద్దు చేయాలని, ఆత్మహత్య చేసుకున్న చేనేత కార్మికుల కుటుంబాలకు 5 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని, 45 సంవత్సరాలు నిండిన ప్రతి చేనేత కార్మికునికి పెన్షన్ ఇవ్వాలని కోరారు.

పేద ప్రజలకు వైద్య సేవ అందించడమే మా లక్ష్యం

విశాలాంధ్ర-ధర్మవరం : పేద ప్రజలకు వైద్య సేవ అందించడమే మా లక్ష్యము అని చౌడేశ్వరి దేవాలయ అభివృద్ధి సంఘం గౌరవ అధ్యక్షులు, క్యాంపు చైర్మన్-దాసరి వెంకటేశులు (చిట్టి) ఆలయ అధ్యక్షులు బంధనాదం రమణ, కార్యదర్శి సిరివెళ్ల రాధాకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని తొగట వీధిలో గల చౌడేశ్వరి దేవాలయ ఆవరణములో 94వ ఉచిత వైద్య చికిత్స శిబిరమును వారు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ శిబిరంలో నిష్ణాతులైన వైద్యులైన వివేకుల్ల యప్ప, వెంకటేశ్వర్లు, సాయి స్వరూప్, సుబ్రహ్మణ్యం పూజారి, జైదీపునేత, అనిలా లచే రోగులకు వైద్య చికిత్సలను, ఆరోగ్య సలహాలను ఇవ్వడం జరిగిందన్నారు. నేటి శిబిరానికి దాతలుగా కీర్తిశేషులు బంధనాదం నారాయణస్వామి జ్ఞాపకార్థం వీరి ధర్మపత్ని లక్ష్మీదేవమ్మ, వీరి కుమారుడు బంధనాథం వెంకటరమణ అండ్ బ్రదర్స్ వారు వ్యవహరించడం పట్ల కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ శిబిరంలో 225 మంది రోగులకు వైద్య చికిత్సలతో పాటు ఉచితంగా నెలకు సరిపడా మందులను కూడా దాతల చేతుల మీదుగా అందించడం జరిగిందని వారు తెలిపారు. ఇటువంటి శిబిరాలకు దాతలుగా ఎవరైనాను తమ దాతృత్వమును చాటుకునే అవకాశం ఉందని, సెల్ ఫోన్ నెంబర్ 9848145364 ద్వారా సంప్రదించి వచ్చునని తెలిపారు. ఇప్పటికే కొన్ని సంవత్సరాలుగా అనాథలు, వృద్ధులకు నెలకు ఒక్కొక్కరికి 200 రూపాయలు చొప్పున పెన్షన్ కూడా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సహాయ కార్యదర్శి బండి నాగరాజు, సభ్యులు కాచర్ల నారాయణస్వామి, బండి ఆంజనేయులు, మేకల శివయ్య, మామిళ్ళ అశ్వత్ నారాయణ, వాలంటీర్లుగా దేవానందు, గుద్దటి ఆదినారాయణ, బాల నరసింహులు, శ్రీమన్నారాయణ, సుశీలమ్మ, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి మహర్షి విగ్రహం ఏర్పాటు

విశాలాంధ్ర-గుడిబండ: గుడిబండ మండల పరిధిలోని జమ్మల బండ పంచాయతీ కేకాతి గ్రామంలో వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మడకశిర తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పేస్వామి తెదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామాయణం లాంటి మహా గ్రంథాన్ని రచించిన వాల్మీకి మహర్షి విగ్రహాన్ని ప్రతిష్టించడం శుభ పరిణామమని అలాగే ఆయన జీవిత ప్రయాణం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మద్దనకుంటప్ప, డాక్టర్ సెల్ అధ్యక్షుడు కొంకల్లు కృష్ణమూర్తి,జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షుడు మంజునాథ, క్లస్టర్ ఇంచార్జీలు లక్ష్మీనరసప్ప, తిమ్మలాపురం భీమరాజు,మాజీ సర్పంచ్ శ్రీనాథ్, మాజీ ఎంపీటీసీ వెంకటేశ్, బూదిపల్లి జయరామ్,వైస్ ప్రెసిడెంట్ నాగేంద్ర,చిత్రశేఖర్,తెదేపా నాయకులు,రవికుమార్,కేకాతి నింగప్ప,బంగేప్ప,నాగభూషణ్, తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చంద్రబాబు తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర-రొళ్ల: మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర కార్యదర్శి గురుమూర్తి తెదేపా మండల అధ్యక్షుడు దాసిరెడ్డి తెదేపా మండల ప్రధాన కార్యదర్శి జి.కె ఈరన్న పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని జి.ఎన్ పాళ్యం,హనుమంతనపల్లి బి.జి హళ్లి,అగ్రహారం,మల్లసముద్రం గ్రామాల్లో బాబు షూరిటీ- భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామాల్లో ప్రతి ఇంటింటికి వెళ్లి బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్డులను పంపిణీ చేశారు.చంద్రబాబు చేపట్టే సంక్షేమ పథకాల గురించి వారికి వివరించారు ఈ కార్యక్రమంలో హెుట్టేబెట్ట క్లస్టర్ ఇంచార్జ్ భరత్,నియోజకవర్గ కోఆర్డినేటర్ రామకృష్ణ,యూనిట్ ఇంచార్జ్ వెంకటేష్,సన్నమారప్పా,బూత్ ఇన్చార్జ్ వెంకటేష్ శివన్న,నియోజకవర్గ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు నారాయణప్ప, సీనియర్ నాయకులు కిట్టప్ప రామన్న బోజప్ప స్థానిక నాయకులు పాల్గొన్నారు..

ఉచిత మెగా మెడికల్ క్యాంపు

విశాలాంధ్ర - హిందూపురం : ఎం హెచ్ ఈ డబ్ల్యు ట్రస్ట్, మణిశరణ్ మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షులు కె.వి చలపతి ఆధ్వర్యంలో కిమ్స్ సవేరా హాస్పిటల్, పుష్పగిరి ఐ హాస్పిటల్ కడప వారి సహకారంతో ఆదివారం తూము కుంట చెక్పోస్ట్ ఏపీఐఐసీ బిల్డింగ్ నందు ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. గోళాపురం తూముకుంట గుద్దంపల్లి తదితర గ్రామాల ప్రజలు ఈ మెడికల్ క్యాంపు ను సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో లాయర్ చంద్ర, డాక్టర్ ఇమ్రాన్, డాక్టర్ షాహిద్, బంగారు చంద్ర, రిటైర్డ్ ఎమ్మార్వో శివన్న, బిజెపి రవి, బిజెపి రాఘవేంద్ర, బిజెపి మహిళా నాయకురాలు నాగమణి, గోళాపురం కిష్టప్ప, చంద్రప్ప, తూముకుంట ఇండస్ట్రీ ఏరియసర్పంచ్, నవీను, అఖిల్, జగ్గు తోపాటు తదితరులు పాల్గొన్నారు.